## క్లుప్తంగా

### మొక్కలతో పర్యావరణ పరిరక్షణ


సీఆర్ఆర్ మహిళా కళాశాలలో మొక్కలు నాటుతున్న విద్యార్థినులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): భూగోళాన్ని రక్షించడానికి పర్యావరణ పరిరక్షణ ఒక్కటే మార్గమని, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని సీఆర్ఆర్ మహిళా కళాశాల కరస్పాండెంట్ చలసాని విశ్వనాథరావు పిలుపునిచ్చారు. మంగళవారం కళాశాల ఆవరణలో నా భూమి, నా దేశం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. మొక్కలు నాటి, అవి పెరిగి పెద్దవి అయ్యేవరకూ సంరక్షించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.శైలజ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట యోధుల అడుగు జాడల్లో నడవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్ అనూరాధ, ఐసీఏక్యూ కోఆర్డినేటర్ కె.ఝాన్సీలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగామ్ ఆఫీసర్ బి.ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు బహుమతుల ప్రదానం


విద్యార్థులకు విద్యారత్న పురస్కారాన్ని అందిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ

ఏలూరు(మెట్రో): 2022–23 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన వెలమ విద్యార్థులు పూడిశోచన శ్రీలక్ష్మి, వెల్లంకి శ్రీ పద్మాతనూజలకు జెడ్పీ చైర్‌పర్సన్ క్యాంపు కార్యాలయంలో వెలమాంధ్ర ఫౌండేషన్ ద్వారా ఉమ్మడి పశ్చిమగోదావరి జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ చేతులమీదుగా వెలమ విద్యారత్న ప్రతిభా పురస్కారాలను మంగళవారం అందజేశారు. ఫౌండేషన్ చైర్మన్ ఎంవీఆర్ మూర్తి పాల్గొన్నారు.

### రక్త పింజరి పట్టివేత


రాజవరంలో పట్టుకున్న రక్త పింజరి

కొయ్యలగూడెం: మండలంలోని రాజవరంలో రక్త పింజరి పామును పట్టినట్లు జంగారెడ్డిగూడెంకి చెందిన స్నేక్ సేవియర్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ చదలవాడ క్రాంతి పేర్కొన్నారు. మంగళవారం ఉద్దగిరి శ్రీను అనే రైతు ఇంట్లోకి మూడు అడుగుల పొడపాము (రక్త పింజర) ప్రవేశించడంతో క్రాంతికి సమాచారమిచ్చారు. పామునుపట్టి సమీపంలోని అటవీ ప్రాంతంలో వదిలేశామని క్రాంతి పేర్కొన్నారు. పొడపాము జాతికి చెందిన పాములలో రక్తపింజరి ఒకటని దీని విషం అత్యంత ప్రమాదపూరితమైనదని తెలిపారు.

### నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు ఆకివీడు మండలం కుప్పనపూడికి చెందిన మోటుపల్లి రాజు బుధవారం రూ.1,11,011 విరాళంగా అందజేశారు. కుటుంబ సమేతంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. దాతకు ఆలయ ఏఈఓ ఆర్.లక్ష్మణస్వామి విరాళం బాండ్ పత్రాన్ని అందించారు.




# త్యాగధనుల స్ఫూర్తితో అభివృద్ధి


విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, శ్రీదేవి


వృద్ధాశ్రమంలో పారా మిలటరీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు


జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జెండా ఆవిష్కరించిన చైర్మన్ చీర్ల పద్మశ్రీ


నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద జెండాకు సెల్యూట్ చేస్తున్న మేయర్ నూర్జహాన్


సీఆర్ఆర్ పబ్లిక్ స్కూల్‌లో ఇండియా మ్యాప్ ఆకారంలో విద్యార్థులు


కొల్లేరు గ్రామం గుడివాకలంకలో జెండా పండుగ


దిజోనల్ మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో..

- ఏలూరు అభివృద్ధికి రూ.462 కోట్లు వెచ్చించాం
- 74 వేల కుటుంబాలకు రూ.408 కోట్ల సంక్షేమ పథకాలు
- నగర మేయర్ నూర్జహాన్
- ఘనంగా 77వ స్వాతంత్ర్య వేడుకలు

ఏలూరు టౌన్: త్యాగధనులను స్మరించుకుంటూ వారి త్యాగాల స్ఫూర్తితో దేశ సమగ్రత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ అన్నారు. ఏలూరు నగరపాలక సంస్థ, మెప్మా కార్యాలయాల్లో 77వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మేయర్ నూర్జహాన్ తొలుత జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి నూలుతో వడికిన మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జాతీయ జెండా ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపనను నిజం చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి పాలన ప్రజలకు చేరువ చేశారని చెప్పారు. ఎమ్మెల్యే ఆళ్ల నాని కృషితో ఏలూరు నగర అభివృద్ధికి విశేష కృషి చేశామన్నారు. రూ.860 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. రూ.462 కోట్లతో నగరంలో పలు అభివృద్ధి పనులు చేయగా, వివిధ సంక్షేమ పథకాల రూపంలో రూ.408 కోట్లు ప్రజలకు అందజేశామని తెలిపారు. ఏలూరులో ప్రభుత్వ సంక్షేమ పథకాలను 74 వేల కుటుంబాలకు లబ్ధి చేకూరిందని వివరించారు. ఏలూరు నియోజకవర్గం పరిధిలో 31 వేల మంది పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తున్నామని తెలిపారు. నగరపాలక సంస్థలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు, సచివాలయ సిబ్బందికి నూర్జహాన్ ప్రశంసాపత్రాలు అందజేశారు. వేడుకల్లో ఏలూరు డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, ట్రైనీ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, నగర కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, అదనపు కమిషనర్ సీహెచ్ బాపిరాజు, డిప్యూటీ కమిషనర్ ఎస్.రాధా సిబ్బంది పాల్గొన్నారు.

**ట్రాక్టర్ల ప్రారంభం**

నగరపాలక సంస్థ వెహికల్ డిపోలో కార్పొరేషన్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలో మేయర్ నూర్జహాన్ జెండా వందనం చేశారు. నగరంలో పారిశుధ్య పనులు మెరుగైన రీతిలో చేపట్టేందుకు నగరపాలక సంస్థ రూ.12.60 లక్షలతో కొనుగోలు చేసిన రెండు ట్రాక్టర్లను నూర్జహాన్ ప్రారంభించారు. కోఆప్షన్ సభ్యుడు పెదబాబు ట్రాక్టర్ నడపగా, మేయర్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇనపనూరి కేదారేశ్వరి, జిజ్జువరపు విజయనిర్మల, నగర కమిషనర్ వెంకటకృష్ణ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మాలతి, డీఈ తాతబ్బాయి, ఏఈ సాయి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరసింహారావు, బాలస్వామి తదితరులు ఉన్నారు.

**ఆటోస్టాండ్ వద్ద..**

ఏలూరు వైఎస్సార్ కాలనీ 13వ డివిజన్‌లోని ఆటోస్టాండ్ వద్ద యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ యువజన నాయకులు నిడికొండ నరేంద్ర జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాష్ట్రంలో గాంధీజీ కలలు కన్న పరిపాలన సీఎం జగన్ అందిస్తున్నారని తెలిపారు. ఆటోస్టాండ్ ప్రెసిడెంట్ జోషి, వేణు, పృధ్వీ, మాలిక్, అయ్యప్ప, అన్సార్, ఖాదిర్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

**మహనీయుల ఆశయాలు సాధిద్దాం**

నేడు స్వేచ్ఛగా శాంతియుత వాతావరణంలో జీవిస్తున్నామంటే నాటి మహనీయులు, త్యాగధనుల పోరాట ఫలితమేనని, వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి అన్నారు. ఏలూరు బాలగంగాధర తిలక్ నగరపాలక పాఠశాలలో జరిగిన వేడుకలో పాల్గొన్నారు. కార్పొరేటర్ పిల్లంగోళ్ల శ్రీదేవితో కలిసి ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు. 7వ డివిజన్‌లోని గణపతి ఖాదీవస్త్ర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయులు షడ్రక్, సంఘం అధ్యక్షులు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

**సమరయోధులకు వందనం**

ఏలూరు సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయం వద్ద జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. భారత జాతిని బానిస సంకెళ్ల నుంచి విముక్తులను చేసేందుకు ఎందరో సమరయోధులు తమ ప్రాణాలను బలిదానం చేశారని గుర్తుచేశారు. రెడ్‌క్రాస్ నర్సింగ్ కాలేజీ విద్యార్థినులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, విజేతలకు పద్మజావాణి బహుమతులు అందజేశారు. రెడ్‌క్రాస్ కార్యదర్శి బీ.బెన్నీ, డాక్టర్ ఆర్ఎస్ఆర్‌కే వరప్రసాద్, రేవూరి శివప్రసాద్, కాకరాల రాజు తదితరులు ఉన్నారు.

**ఆకాశం త్రివర్ణ రంజితం**

ఏలూరు (ఆర్ఆర్‌పేట): మంగళవారం ఆకాశం త్రివర్ణ రంజితంగా మారింది. ఎక్కడ చూసినా మువ్వన్నెల జెండా సగ్వరంగా ఎగిరింది. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలో సంస్థ చైర్మన్ చీర్ల పద్మశ్రీ, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సభ్యుడు వై.నరసింహారావు ముఖ్య అతిథులుగా పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. కోటదిబ్బ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ జీ.గిరిబాబు జెండా ఆవిష్కరించారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఏలూరు జిల్లా పారా మిలటరీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక పత్తేబాద నిశ్చింత మదర్ థెరిస్సా వృద్ధాశ్రమంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. వృద్ధులకు పండ్లు, స్వీట్లు, వస్త్రాలు పంపిణీ చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సీఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్‌లో ఇండియా మ్యాప్ ఆకారంలో విద్యార్థులు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. విద్యా సంస్థల పాలకమండలి ఉపాధ్యక్షుడు వీవీ బాలకృష్ణారావు, కార్యదర్శి ఎంబీఎస్‌వీ ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని జెండా ఎగురవేశారు. సత్రంపాడు స్ప్రింగ్‌బోర్డ్ అకాడమీ స్కూల్‌లో ఏపీ ఫార్మసీ కౌన్సిల్ సభ్యుడు దిరిశాల వరప్రసాద్ పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలతో అలరించారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు రాజనాల రామ్మోహనరావు సేవాదళ్ గౌరవ వందనం స్వీకరించి జెండా ఎగురవేశారు. సత్రంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీ కమిటీ అధ్యక్షుడు విదుష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్పొరేటర్ అన్నపనేని భారతి దేవి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్ బాబు, ప్రధానోపాధ్యాయురాలు శైలజ తదితరులు పాల్గొన్నారు. 10వ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దాతల సహకారంతో నగదు పురస్కారాలు అందజేశారు. వైఎంహెచ్ఏ హాలులో హిందూ యువజన సంఘం యాజమాన్య కమిటీ అధ్యక్షుడు యర్రా సోమలింగేశ్వర రావు జాతీయ జెండా ఆవిష్కరించారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు. కూచిపూడి నృత్య కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు ఆకట్టుకున్నాయి. పత్తేబాద రైతు బజారులో ఎస్టేట్ అధికారి ఎం.సుధాకర్ జాతీయ జెండా ఆవిష్కరించారు.

**గ్రామాల్లో ఘనంగా వేడుకలు**

ఏలూరు రూరల్: ఎందరో మహానుభావుల త్యాగ ఫలాలమే స్వాతంత్ర్యమని ఎంపీపీ పెన్మత్స శ్రీనివాసరాజు అన్నారు. ఏలూరు మండల గ్రామాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంపై ఎంపీపీ జాతీయ జెండా ఎగరేశారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ వై.సుజాత, ఈఓపీఆర్డీ ఎం సరళకుమారి, ఎంఈఓ రంగయ్య, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణమోహన్, శ్రీకాంత్, ఎంఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ కిషోర్ తదితరులు పాల్గొన్నారు. గుడివాకలంక సచివాలయ కార్యాలయం వద్ద మాజీ ఎంపీపీ జయమంగళ రామారావు జెండా ఎగరేవారు. జేఈఈ ట్రిపుల్ ఐటీ పరీక్షలో 71 ర్యాంక్ సాధించిన ముంగర రంగబాబు అనే యువకుడిని సన్మానించి, నగదు ప్రోత్సాహకం అందజేశారు. పీహెచ్‌సీ ఆవరణలో డాక్టర్ ఆనంద్ పర్యవేక్షణలో జెండా ఆవిష్కరించారు. కొక్కిరాయిలంక సర్పంచ్ తోకల అమల స్థానిక పాఠశాలలో జెండా వందనం చేశారు. కోటేశ్వరదుర్గాపురంలో సర్పంచ్ వర్రీ లక్ష్మీదుర్గ స్వాతంత్ర సమర యోధులకు నివాళులర్పించారు. పార్టీ నాయకులు వర్రీ నారాయణరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. నగరపాలక పాఠశాలలో కార్పొరేటర్ తంగెళ్ల రాము జెండా ఆవిష్కరించారు. పోణంగిలో ఏఎంసీ వైస్ చైర్మన్ కంచన రామకృష్ణ, కార్పొరేటర్ దారపు తేజ అనూష జెండా ఆవిష్కరించారు. సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు దొండపాడు పరివర్తన బధిరుల పాఠశాలకు సుమారు రూ.10 వేలు విలువచేసే ఫ్యాన్లు బహూకరించారని ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరెడ్డి చెప్పారు.

**సమాచార పౌర సంబంధాల కార్యాలయంలో..**

ఏలూరు(మెట్రో): ఏలూరులోని జిల్లా సమాచార పౌర సంబంధాధికారి కార్యాలయంలో జిల్లా సమాచార పౌర సంబంధాధికారి ఆర్‌వీఎస్ రామచంద్రరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. డివిజినల్ పీఆర్ఓ సీహెచ్.దుర్గాప్రసాద్, ఏవీ సూపర్‌వైజర్ సీహెచ్ రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ సర్వీసెస్ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వారి ఆధ్వర్యంలో జిల్లా ఖజానా కార్యాలయం జిల్లా ఖజానాధికారి టి.కృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా సెక్రటరీ కప్పల సత్యనారాయణ మాట్లాడారు. ఉత్తమ ఉద్యోగిగా అవార్డు పొందిన జి.బాబూరావు, జూనియర్ అకౌంటెంట్‌ను ఘనంగా సన్మానించారు. జిల్లా ట్రెజరర్ నెరుసు గణేశ్వరరావు, సహాయ ఖజానాధికారిని పి.ప్రేమావతి, సీనియర్ ఉప ఖజానాధికారి గెద్దం విజయగణేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.


ఏలూరు జూట్ మిల్లు సెంటర్లో జెండాకు సెల్యూట్ చేస్తున్న నాయకులు


జేఈఈ పరీక్షల్లో ర్యాంక్ సాధించిన కొల్లేరు యువకుడిని సన్మానిస్తున్న పెద్దలు


జిల్లా ఖజానా కార్యాలయంలో..


దొండపాడు పరివర్తన పాఠశాలకు ఫ్యాన్లు అందిస్తున్న సీఆర్ఆర్ ఇంజినీరింగ్ విద్యార్థులు


సమాచార పౌర సంబంధాల కార్యాలయంలో జెండా వందనం

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ఏలూరు (టూటౌన్): 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండా వాడవాడలా రెపరెపలాడింది. స్థానిక నరసింహారావుపేటలోని ఏపీఎస్ ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యాలయం వద్ద గౌరవ అధ్యక్షుడు కిలారపు శ్రీనివాసరావు (బుజ్జి) ఆధ్వర్యంలో వేడుక నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.పుల్లారావు, కార్యదర్శి టి.రామకృష్ణ, డిపో అధ్యక్షుడు కె.రత్నారావు, కార్యదర్శి వి.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు. ఏలూరు ఇండోర్ స్టేడియంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తపన ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గారపాటి సీతారామాంజనేయ చౌదరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బీజేపీ ఏలూరు వెస్ట్ మండల కమిటీ ఆధ్వర్యంలో పలు చోట్ల స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. బైక్ ర్యాలీని నిర్వహించారు. హేలాపురి రియల్ ఎస్టేట్ అధినేత సత్తి పూర్ణచంద్రారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఏపీ చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో పత్తేబాద బ్రహ్మంగారి గుడి వీధి సెంటర్లో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. జాతీయ పతాకాన్ని డీవైఎఫ్ఐ ఏలూరు నగర నాయకుడు కొల్లి ఈశ్వర్ ఆవిష్కరించారు. జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో వివిధ వృత్తి సంఘాల నాయకులు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు. ఆర్ఆర్‌పేటలోని దళితసేన రాష్ట్ర కార్యాలయంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జిజ్జువరపు రవిప్రకాష్ ఆవిష్కరించారు. గన్‌బజారు సెంటర్లో చర్మకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ ఎస్సీ నాయకులు పాలిమేర హరికృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు పాకా ప్రభాకర్ రావు, జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు నూర్ మొహిద్దీన్, చర్మకారుల సంక్షేమ సంఘం నాయకులు గూడవల్లి శివ, తదితరులు పాల్గొన్నారు. లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే సమరయోధులకిచ్చే ఘన నివాళి అని సీపీఎం ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్ అన్నారు. పవరుపేటలోని సీపీఎం జిల్లా కార్యాలయం వద్ద ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. జాతీయ పతాకాన్ని జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. పవరుపేటలోని అన్నే భవన్ వద్ద వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. విద్యానగర్‌లో హోలీ ట్రినిటీ లూథరన్ సంఘ పెద్దల ఆధ్వర్యంలో జెండా వందనం చేశారు. సీఐటీయూ జిల్లా కార్యాలయం వద్ద సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్ లింగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి డీఎన్‌వీడీ ప్రసాద్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ సెంటర్ వద్ద ఆటోస్టాండ్ డ్రైవర్లు ఆధ్వర్యంలో వేడుక నిర్వహించారు. జూట్ మిల్లు సెంటర్లో జాతీయ పతాకాన్ని ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు పులి శ్రీరాములు ఆవిష్కరించారు. మెయిన్ బైపాస్ భోగాపురం వద్ద భారీ జాతీయ పతాకాన్ని ఏలూరు ఆటోయూనియన్ అధ్యక్షులు ఆగుల రాజు ఆవిష్కరించారు. మహాజన సోషలిస్టు పార్టీ, మదర్ థెరిస్సా రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక నరసింహారావుపేట ఓవర్ బ్రిడ్జి వద్ద స్వాతంత్ర్య వేడుక నిర్వహించారు. అశోక్ నగర్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు కొరళ్ల సుధాకర్ కృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు. ఆర్ఆర్‌పేటలోని ఏపీ చేతి వృత్తిదారుల సంఘ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకలో సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు పాల్గొని మాట్లాడారు.


ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో..


ఇండోర్ స్టేడియంలో వాకర్స్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



# స్వాతంత్ర్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

ఏలూరు (టూటౌన్): దేశ స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకుందామంటూ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం), కేంద్ర కార్మిక సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మంగళవారం ప్రతిజ్ఞ చేశారు. వివిధ సంఘాల నాయకులు మాట్లాడారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో మత ఘర్షణలు పెరిగిపోయి దేశ సమైక్యతకు సమగ్రతకు ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో ఘోరాలను ప్రపంచం అంతా చూసి నివ్వెరపోయిందన్నారు. దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలు లూటీ చేసే విధంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆరోపించారు. మోదీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. నాయకులు యు.వెంకటేశ్వరరావు, బద్దా వెంకట్రావు (ఇఫ్టూ), ఆర్ లింగరాజు, డీఎన్‌వీడీ ప్రసాద్ (సీఐటీయూ), బండి వెంకటేశ్వరరావు (బీకేఎంయూ), కె.శ్రీనివాస్ (ఏపీ రైతు సంఘం), డీకే రంగనాథ్ (ఏఐకేకేఎస్), కె.కృష్ణమాచార్యులు (ఏఐటీయూసీ) మాట్లాడారు.


పాతబస్టాండ్ సెంటర్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న శ్రేణులు

# మద్యం విక్రేత అరెస్ట్

ఏలూరు టౌన్: ఏలూరు మండలం కొత్తూరు జూట్‌మిల్లు సమీపంలోని ఇందిరమ్మ కాలనీలో మద్యం విక్రయిస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాజు అనే వ్యక్తి ఒక షాపులో అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా అరెస్టు చేసి, 24 క్వార్టర్ బాటిల్స్, రూ.10వేలు స్వాధీనం చేసుకున్నారు. సీఐ ఎన్.రాజశేఖర్ ఆదేశాల మేరకు మేరకు కేసు నమోదు చేశారు. ఏలూరు మండలం చాటపర్రు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెనుక వైపు కొందరు వ్యక్తులు పేకాడుదుతుండగా పోలీసులు దాడి చేశారు. ముగ్గురుపై కేసు నమోదు చేసి, వారి నుంచి రూ.4600 స్వాధీనం చేసుకున్నారు.